అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 04 అక్టోబర్ 2023 పేజీలు : 04

మాట తప్పి మడమ తిప్పిన జగన్‌మోహన్‌రెడ్డికి చీపురు కట్టలతో నిరసన

- అక్రమ అరెస్టుపై మహిళా శక్తి నిరసనలు

నిరసన తెలియజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

మధ్యపాన నిషేదం చేస్తామని చెప్పిన హామీలన్ని నెరవేర్చకుండా మాట తప్పి మడమతిప్పిన జగన్‌మోహన్‌రెడ్డికి చీపురు కట్టలతో నిరసన తెలియజేస్తూ మద్యపాన నిషేదం ఇంకెప్పుడు అందరికీ అమ్మఒడి ఇంకెప్పుడని ఆకాశం హద్దులే అంటున్న నిత్యవసరసరుకులు ధరలు తగ్గేది ఎన్నడని విద్యావంతులకి ఉపాధి ఇంకెప్పుడని నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై టిడిపి సీనియర్ నేత పిజెఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు గుంతకల్ నియోజకవర్గ మహిళా శక్తి నిరసనలు తెలియజేశారు. అనంతరం తపోవనంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి నిర్వహించిన రిలే దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి పాదయాత్ర చేసి అందరికీ మ ఉద్దులు పెడుతూ అక్కా చెల్లెమ్మలకు మద్యపాన నిషేదం చేస్తామని రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కుటుంబంలో ఎంత మంది చదివితే అంత మందికి అమ్మఒడి అందిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామనిచెప్పి మాట తప్ప మడమ తిప్పనని ఇచ్చిన హామీలని ఇంత వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పి మడమ తిప్పారన్నారు. మద్యం మీద ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ప్రభుత్వమే మద్యం నడిపిన ఘనత చరిత్రలో చరిత్ర హీనుడిగా జగన్ నిలిచిపోతాడన్నారు. రాజ్యాంగం పరంగా పదవి పొంది ఇప్పుడు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి పోలీసులను సిఐడి అధికారులను జగన్ చేతిలో పెట్టుకుని మా అధినేతనారా చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల కృష్ణారెడ్డి, పెరుమాళ్ల నిర్మలమ్మ, వ్యాలీగ్రీన్ గార్మెంట్ అధినేత పెరుమాళ్ల మమతారెడ్డి, నరసిహులు, వన్నూరప్ప, చంద్రమారెన్న, సెంచు రమేష్, హరిరెడ్డి, ప్రశాంత్, అభిరామ్, మనోజ్‌కుమార్, మారెమ్మ, వెంకటరమణమ్మ, రాధక్క, శాంతి, రత్నమ్మ, మాధవి, నాగవేణి, మహారాణి, నాగేశ్వరమ్మ, రంగమ్మ, భారతి, యమున తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులపై పరిశీలన చేపట్టాం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనాకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం-2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అలోమలిస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితా వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి, డిఆర్ఒ గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6.1.2022 నుండి 9.8.2023 వరకు జరిగిన 96,153 ఓటరు తొలగింపులు జరగగా అన్నింటిని పునఃపరిశీలన చేయడం జరిగిందని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పునః పరిశీలన పూర్తి చేశామన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి అన ర్హుల ఓటర్లకు సంబంధించి 56,874 ఫిర్యాదులు రాగా, ఫిర్యాదులకు సంబంధించి పరిశీలన పూర్తి చేయడం జరిగిందని వివరించారు. అలాగే ఫారం- 6,7,8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలనను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో భాగంగా షిఫ్టెడ్, అలోమలిస్, జంక్ క్యారెక్టర్స్‌కి సంబంధించి పరిశీలన చేస్తున్నామన్నారు. పెండింగ్ వున్న వాటి పరిశీలన త్వరితగతిన చేపడతామని వివరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ చేపట్టామన్నారు. ఇప్పటికే పాతఈవిఎంలను హైదరాబాద్ మరియు మజియాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాకు కొత్తగాఈవిఎంలు రావడం జరిగిందని, వాటికి సంబంధించి సెప్టెంబర్ 29న స్కానింగ్ ప్రక్రియను పూర్తిచేశామన్నారు. యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ ఆఫ్ ఈవిఎంలో భాగంగా బెల్ కంపెనీ నుండి వచ్చిన ఇంజనీర్లు ఈవిఎంలను పరిశీలించారన్నారు. వివి ప్యాట్స్‌ను కూడా ఇంజనీర్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు ఎప్పటికప్పుడు అన్ని వివరాలను తెలియచేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీఒలు నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఈఆర్‌ఒలు వెంకటేశ్వర్లు, ఆన్‌సెట్ సిఇఒ కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమి, డిఆర్ఒ గాయత్రీదేవి

హంద్రీనీవా నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

హంద్రీనీవా నీటిని స్విచ్చాన్ చేసి విడుదల చేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త

హంద్రీనీవా నీటిని ఒక ప్రణాళిక ప్రకారం రైతుల ఆకాంక్షకు అనుగుణంగా చెరువులకు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తామని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బెలుగుప్ప మండల పరిధిలో అంకంపల్లి 9, 10 పంప్ హౌస్ నుంచి సీర్తి, బెలుగుప్ప చెరువులకు స్థానిక ప్రజాప్రతినిధులు, హంద్రీనీవా అధికారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి నీటిని విడుదల చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్విచ్చాన్ చేసి పంప్ హౌస్ నుంచి హంద్రీనీవా నీటిని విడుదల చేశారు. కెనాల్ వద్ద గంగపూజ చేసి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు బాగా ఉండాలని రైతు బాగుపడాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనుక్షణం కష్టపడుతున్నారని, ఈ సారి వర్షాలు తక్కువైనప్పటికీ అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ద్వారా ఇప్పట ికే అనేక చెరువులు నీటిని నింపారు. మిగతా అన్ని చెరువులకు కృష్ణ జలాలు నింపుతా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శివలింగప్ప, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచు రుద్రానంద, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, హంద్రీనీవా సిబ్బంది, వైఎస్ఆర్‌సిపి నేతలు, కార్యకర్తలు, ఎస్ఐ రామకృష్ణయ్య, ఎఎస్.రామదాసు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి చట్టంపై అవగాహన కల్పించండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎస్‌సి, ఎస్‌టి చట్టంపై ఆయా వర్గాల ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టంపై అవగాహ కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్లకు సూచించారు. తనకల్లులోని గిరిజన బాలికల వసతి గృహానికి కాంపౌండ్ వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అందుకు కావాల్సిన నిధులు జిల్లా యంత్రాంగం సమకూర్చడం జరుగుతుందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌భవన నిర్మాణం పనుల కొరకు అవసరమైన స్థలాన్ని సేకరించి భవన నిర్మాణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఎస్‌సి, ఎస్‌టి గ్రామంలో స్మశాన వాటిక ఉండేలా చూడాలని, అందుకోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. ప్రతి నెలా ఆయా మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఆయా సమావేశాల తేదీలు, వివరాల జాబితాను మానిటరింగ్ కమిటీ మెంబర్లకు తెలియజేయవలసిన బాధ్యత ఆర్‌డిఓలపై, తహశీల్దార్‌లపై ఉందన్నారు. స్మశాన వాటికల స్థల సేకరణ ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 34 అట్రాసిటీ కేసుల్లో ఎస్‌సి, ఎస్‌టి ప్రజలకు 83 లక్షల రూపాలయ ఆర్థిక పరపతి కల్పించడం జరిగిందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కాలనీలో సమీపంలో ఎక్కడా కూడాకల్లు దుకాణాలు లేకుండా ఎక్సైజ్ శాఖతో గణాంకాలు తెప్పించుకొని పరిశీలించడం జరుగుతుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి -ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలపై తమ శాఖ 24/7 నిరంతర కృషి చేస్తున్నట్లు ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. పిసిఆర్ అండ్ పిఓఎ యాక్ట్‌ను ఖచ్చితంగా అమలు చేస్తున్నామని, తనకల్లులోని గిరిజన బాలిక వసతి గృహం నందు ప్రత్యేక మహిళా పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసి గట్టి భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, ఎస్‌డిపిఓలు వాసుదేవ్, శ్రీలత, వరప్రసాద్, శ్రీనివాసులు, డిఎస్‌పి పెనుకొండ హెస్సేన్‌పీరా, డిర్‌డిఎ పిడి నరసయ్య, టిడబ్ల్యూఇ మోహన్ రాము, ఎష్‌సి, ఎస్‌టి కమిటీ మెంబర్లు వెంకటేశు, శ్రీనివాసులు, గంగులయ్య, సురేష్, శ్రీహరి, హిందూపురం,సోమందేపల్లి తహశీల్దార్‌లు, కదిరి ఎఓ తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్యువల్‌స్కావెంజింగ్‌పై పూర్తి స్థాయి నిషేధం : జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లను పూర్తిగా నిషేధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధవ్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం 2013లోని నియమాలు, మాన్యువల్ స్కావెంజర్లకు పునరావాసంపై కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య కమిటీ సభ్యులు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాన్యువల్ స్కావెంజింగ్ చట్టం 2013 డిసెంబర్ 6వ తేది నుండి అమలులోకి వచ్చిందని, మ్యాన్యువల్ స్కావెంజింగ్ కోసం ఏ వ్యక్తిని నియమించడం కుదరదని, ఏదైనా ఏజెన్సీ కూడా నియమించుకోవడం సాధ్యం కాదన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించి ఇలాంటి పనులకు ఎవరైనా వ్యక్తికానీ, ఎజెన్సీకానీ వాడుకుంటే పైచట్టంలోని సెక్షన్ 8 ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమాన విధించడం జరుగుతుందన్నారు. మ్యాన్యువల్ స్కావెంజర్లు, వారిపై ఆధారపడిన వారికి నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారని, స్వయం ఉపాధి పొందడానికి రూ. 5లక్షల వరకు మూలధన సబ్సిడీ ఇస్తారన్నారు. ఈ మొతా న్ని పారిశుద్ధ్య సంబంధిత ప్రాజెక్టులలో ఉపయోగించుకోవచ్చన్నారు. గుర్తింపు పొందిన మ్యాన్యువల్ స్కావెంజర్‌ల కుటుంబాలకు ఆయుష్మాణ్‌భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబిపిఎంజెఎవై) క్రింద ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తారన్నారు.

ఎంపీపీ పదవి కోసం మరో వర్గం పట్టు...?

- ఎంపీపీ పదవికి రాజీనామా చేయించాలని పార్టీ పెద్దలతో చర్చలు..? - వైకాపాలో కోల్డువార్ ఎంపీపీ పదవికి తెరపడేది ఎప్పుడో....?

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం శింగనమల నియోజకవర్గంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన మండలం అటు జనాబలోగాని ఇటు ఓటర్స్ లోగాని గుర్తింపు ఉన్న మండలం.రాష్ట్రంలో వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత స్థాని సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ పదవికి ఎంపీపీ దాసరి సునీత ,1వ ఎంపీటీసి వెంకటలక్ష్మి మద్య తీవ్రమైన పోటి ఏర్పడినది,వీరి ఇద్దరిమద్య సందికుదిచ్చేందకు స్థానిక ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి,మండల వైకాపా నాయకులు అందరు కలసి మెదట ఎంపీపీ పదవి చేపట్టేవారికి రెండు సంవత్సరాలు తరువాత పదవిచేపట్టేవారికి 3 సంవత్సరాలు ఎంపీపీ పదవిలో కొనసాగ వచ్చనని తీర్మానించారు.మెదట దాసరి సునీత ఎంపీపీ పదవిలో కొనసాగి ంది. గత నెల 24కు రెండుసంవత్సరాలు పూర్తికావడంతో ప్రారంభంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఎంపీపీ పదవి 1వ ఎంపీటీసీ సభ్యరాలైన కాలవ వెంకటలక్ష్మికి ఇవ్వాలని ఒక వర్గం పట్టుపడుతోంది గత కొద్దిరోజుల నుండి మండల నాయకులతో కలసి అదిష్టానంను కలుస్తూనే ఉన్నారు. అది ష్టానం ఎంపీపీ సునీత ను పిలిపించుకొని రాజీనామ చేయాలని సూసించి నట్లు సమాచారం.ఎంపీపీ సునీత ఎన్నికల్లోకి రాను మునుపు ఒక ఉద్యోగిగా విదులు నిర్వహించేది,తనపదవికి రాజీనామ చేసి ఎన్నికల్లోకి రావడం జరిగి ంది. నాకు ఎంపీపీ పదవిలో కొనసాగేందుకు మరో 6 నెలలు వరకు కొనసాగి ంచాలని తెలిపినట్లు సమాచారం.దీనికి అదిష్టానం ఒప్పుకో లేదని ఎంపీపీ పదవికి రాజీనామ చేయాలని సూసించినట్లు సమాచారం.ఇది ఇలా ఉంటే శింగనమల నియోజకవర్గంలో 6 మండలాలు ఉన్న విషయం తెలిసిందే, అం దులో 3 మండలాల్లో కురబలకు ఎంపీపీ పదవులు కట్టబెట్టి నట్లు తెలు స్తుంది.వాల్మీకులకు ఎంపీపీ పదవులు కట్టబెట్టలేదు నియోజ కవర్గంలోని ఎస్సీల తరువాత అదిక జనాబ కలిగిన వాల్మికులు, వారుఅంత ఎమ్మెలే పద్మావతి,ఆలూరు సాంబశివారెడ్డిని కలసి ఎంపీపీ పదవిని వాల్మీకి సభ్య రాలైన వెంకటలక్ష్మికి కేటాయించాలని కోరినట్లు కూడ తెలుస్తుంది.. ఒప్పం దం ప్రకారమే ఎంపీపీ పదవిని అడుగుతున్నా. ఏదిఏమైనా త్వొర లోనే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందిని మండల ప్రజలు చర్చించుకుం టూన్నారు.

వైద్య రంగం బలోపేతమే సీఎం జగన్ లక్ష్యం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

వైద్య రంగం బలోపేతమే లక్ష్యంగా వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోభాగంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఇందిరానగర్, నారాయణపురంలలో నిర్వహించిన క్యాంపులను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, అక్కడ అందిస్తున్న వైద్యసేవలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుని క్యాంపులలో సరైన వైద్య సేవలు అందిస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్య శాలలను అభివృద్ధి చేస్తూ మౌలిక వసతులు పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం జగన్ 51వేల పోస్టులను భర్తీ చేశారు. ప్రజల చెంతకే వైద్యాన్ని చేరువ చేసేందుకై గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను నగరాలలో అర్బన్ హెల్త్ క్లీనిక్‌లను అత్యాధునికంగా తీర్చి దిద్ది, మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ వ్యవస్థను కూడా బలోపేతంచేసి 3వేలకుపైగా వైద్య సేవలన ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డా.యుగంధర్, వైసీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్‌లు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, వీర రామకృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డుచైర్మన్ రిజ్వాన్, కార్పోరేటర్లు శేఖర్‌బాబు, శ్రీనివాసులు, మునిశేఖర్, దుర్గాదేవి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

నిరసన దీక్షలో పల్లె, నిమ్మల, తెదేపా నాయకులు

పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్‌హన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పలు విమర్శించారు. మంగలవారం టిడిపి కార్యాలయం ముందు చేపట్టిన రిలే దీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న నాయకులు చేతులు పైకెత్తి దండాలు పెడుతూ, వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పల్లె, నిమ్మల కిష్టప్పలు మాట్లాడుతూ,చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టిన జన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని లేకుండా చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని అభాసుపాలు చేస్తున్నాడని విమర్శించారు. ప్రజా సంక్షేమము, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన చంద్రబాబుకు ఇలంటి పరిస్థితి రావడం సామాన్యప్రజలు సైతం కలచి వేస్తోందన్నారు. జగన్ ఒక నియంతాల వ్యవహరిస్తుడడంతో రాష్ట్రంలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందని, రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. బాబు విడుదల అయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రత్నాప్ప చౌదరి, పుల్లప్ప, సామకోటి ఆదినారాయణ, జనసేన పార్టీ నాయకులు అబ్దుల్లా, పత్తి చంద్రశేఖర్‌లతో పాటు నియోజకవర్గం నుండి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గంను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం

- ఆరు నెలలు ఓపిక పడితే రాక్షస ప్రభుత్వం ఇంటికే - వైసీపీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారు

- రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచిన సైకో ముఖ్యమంత్రి జగన్ - రిలే నిరాహార దీక్షలో కందికుంట వెంకట ప్రసాద్

ఎద్దుల బండిపై నాగలి పట్టుకుని నిరసన తెలియజేస్తున్న కందికుంట

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

సహాయం చేయండి.. సహకరించండి.. గౌరవంగా పెద్ద పీట వేస్తామని రెడ్డి సామాజిక వర్గంను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని తెలుగుదేశ ంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎ మ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా మేము సైతం బాబు కోసం కార్యక్రమంలోభాగంగా రెడ్డి సామాజిక వర్గం మున్సిపల్ కార్యాలయం వద్ద 24వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సామాజిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని వైకాపా సర్కారుపై ధ్వజమెత్తారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఎద్దుల బండిపై ఊరేగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని ఎద్దుల బండిపై నాగలి పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం వద్దకు చేరుకుని రెడ్డి సామాజిక వర్గం వారిని అభినందించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రెడ్డిసామాజిక వర్గం వైకాపా ప్రభుత్వంలో మోసపోయారని ఆ పార్టీని బంగాళా ఖాతంలో కలిపేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆరు నెలల కాలం ఓపిక పడితే రాక్షస ప్రభుత్వం పోయి రామరాజ్యం అధికారంలోకి వస్తుందన్నారు. రైతుల భూములకు సంబంధించిన పాస్‌పుస్తకాలను వారి వద్దనే ఉంచుకోవడంతో భయాందోళనకు గురవుతున్నారని ఆరోపించారు. రెడ్డి సామాజిక వర్గంకు తాము వ్యతిరేకం కాదని, గతంలో నాలుగు కన్వీనర్లు, మార్కెట్ యార్డుచైర్మన్ పదవిని అప్పగించామన్నారు. టిడిపి పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న వారిని

మిగతా 4 లో...

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రమేష్‌రెడ్డి

రమేష్‌రెడ్డి

హిందూపురం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా బిజెపి నాయకుడు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డిని రెండవసారి రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో నిబద్ధతతో పనిచేసే ప్రతి సామాన్య కార్యకర్తకు సైతం పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా ఎన్నుకున్నందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పార్టీ పెద్దలకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మద్దతు ధరులకు చట్టం తేవాలి

నిరసన తెలుపుతున్న రైతు సంఘం సభ్యులు

డి.హిరేహాళ్ అక్టోబరు 3 ప్రభాతవార్త

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు పరుస్తు రైతు పండిన పంటకు మద్దతు చట్టం తేవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఎన్.లోకేష్ నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో రైతులు, కార్మికులతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బ్లాక్‌డే నిర్వహించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ లోని లకింపూర్ ఖేరిలో కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి అజయ్‌మిశ్రా కుమారుడు ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా చేసిన హత్యాకాండకు నిరసనగా వారు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో విలేకరి కూడా మరణించారని ఇది నిర్లక్ష్యం కాదా అని వారు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ ఘోర సంఘటనకు కారకుడిగా హోంశాఖ సహాయ మంత్రిని బాధ్యునిగా గుర్తించి వెంటనే పదవి నుండి తొలగించకపోతే మోదీ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హామాలీ యూనియన్ ఉపాధ్యక్షులు లింగన్న, సభ్యులు నాగరాజు, లక్ష్మన్న, వన్నూరుస్వామి, నాగేంద్ర, రుద్ర, శంకర్ప, రైతులు గ్గగధర తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గుంతలు పడ్డ రోడ్డుని బాగు చేస్తున్న ప్రజా ప్రతినిధులు

శెట్టూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీ, ప్రధాని రహదారి గుంతలు గుంతల పడ్డ రోడ్లను స్థానిక ఎంపిటిసి సర్పంచు వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్, వాలెంటీర్లు అందరూ మొత్తం కలుసుకుని ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో అక ్కడ మట్టిని వేసి చదును చేసి ఎక్కడ గుంతలు అనేవి లేకుండా చేయడం జరిగింది. అది నువ్వు కాక గ్రామస్తులలో యువతను కలుపుకుని మురికిని నీరు ప్రధాన రహదారి గుంట వెల్లకుండా గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేస్తున్న సర్పంచు, ఎంపిటిసి సభ్యులను గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ వైస్ శివన్న యాదవ్, వైస్ ఎంపిపి మ ఉత్యాలు, సర్పంచు వన్నూరుస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ విరూపాక్షి, వాలెంటీర్లు, వన్నూరువలి, పురుషోత్తం మారుతి, కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలో ఎలక్ట్రానిక్ మీడియా వారందరూ కలిసి, ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకుని, జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకుని, నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా జావిద్ (సాక్షిటివి రిపోర్టర్), ఉపాధ్యక్షులుగా హరినాథ్ (ఏబిఎన్ రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా ఇసహాక్ (వన్‌టివి రిపోర్టర్), ట్రెజరర్ అనిల్‌కుమార్ (ప్రైమ్ 9 రిపోర్టర్), సహాయ కార్యదర్శి రూపేష్ (మహాన్యూస్ రిపోర్టర్) తదితరులను ఎన్నుకున్నారు.

టెట్రా ప్యాకెట్లను పట్టుకున్న సెబ్ పోలీసులు

నిందితులను చూపుతున్న సెబ్ పోలీసులు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 03 ప్రభాతవార్త,

మండలంలోని నాగిరెడ్డిపల్లి నుండి కన్నేపల్లికి వెళ్ళేదారి మధ్యలో వ్యవసాయ క్షేత్రంలో నిలువవుంచిన 29 బాక్సులు టెట్రా ప్యాకేట్ల బాక్సులను పట్టుకున్న సెబ్ సీఐ క్రిష్ణానాయక్ బృంధంతో దాడులు నిర్వహించి నిందితులను అడిషన్ యస్‌పి రామక్రిష్ణ అధ్వర్యంలో అరెస్ట్‌చూపిన అనంతరం నిందితులను రిమాండ్‌కు పంపారు

ప్రజలవద్దకే ప్రభుత్వవైద్యం

-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మముద్రం అక్టోబర్ 03 ప్రభాతవార్త,

ప్రజలవద్దకే ప్రభుత్వవైద్యం అందించిన ఘనత వైసీపిదేఅని ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలవెంకటాపురం పంఛాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడీఓ, తహశీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజల అరోగ్య పరిస్థితులను వారి ఇంటివద్దకే వెళ్ళి అరోగ్య సమస్యలు తెలుసుకొని వారికి తగిన వైద్యం అందించే మహత్తరకార్యక్రమంను సీయం జగన్ఎ ాహన్‌రెడ్డి శ్రీకారంచుట్టారని అన్నారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ వారంరోజులుగా సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఎయన్‌యంలు ఇంటింటికి తిరిగి అరోగ్యస్థితిని తెలుసుకొని వారికి మందులు ందించే కార్యక్రమంను విజయవంతం చేశారని అన్నారు. అనంతరం డాక్టర్ రాజేష్‌కుమార్ వృధ్దులకు వైధ్యం అందించారు అనంతరం కన్వీనర్ బసవరాజు. తహశీల్దార్ బాలకిషన్ కార్యకర్తలు అధికారులు తదితరులు వైయస్ఆర్ కంటివెలుగుకింద కంటిఅద్దాలు వృధ్దులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబుళపతి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ కాసీంభి, పాలబండ్ల చంద్రశేకర్, అయ్యన్న , భూషప్ప తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చేవరకు పోరాడుతాం

తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పట్టాలిచ్చే వరకు పోరాడుతామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాంభూపాల్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ అన్నారు. మంగళవారం చిలమత్తూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్య క్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఎంతటి మాయనైన చేయగలరని, ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పి పెద్ద పెద్ద మీటింగ్‌లు పెట్టి ఫోటోలకు ఫోజులు ఇచ్చి అర గంటకే పట్టాలు వెనక్కు తీసుకుని వైసిపి ఇన్‌చార్జ్ వచ్చాక ఇస్తామని మాయ చేసి మూడున్నర ఏళ్లు అయినా పట్టాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు ఎందుకు పట్టాలివ్వలేదని పేదలుగా వున్న లబ్దిదారులు అడిగితే కోర్టులో వుందని చెప్పడం దుర్మార్గమన్నారు. పేదలు మూడేళ్లుగా సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా సమస్యను పరిష్కారం చేయాలన్న ఆలోచన వారికి రాకపోవడం దారుణమన్నారు. సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్ఐ శ్రీనివాసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. తహశీల్దార్‌ను చరవాణి ద్వారా సంప్రదించి ఘటనా స్థలానికి పిలిపించారు. తహశీల్దార్ భూ స్వాధీన పోరాట కమిటీతో చర్చించడానికి సిద్ధం కావడంతో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా గుడిసెలు వేసుకున్న చోటే ఇంటి పట్టాలిచ్చేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ నాగరాజు చెప్పారని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, నల్లా లక్ష్మినారాయణ, సిఐటియు జిల్లా నాయకులు పెనుకొండ రమేష్, ఆటో బాబావలి, లక్ష్మినారాయణ, వెంకటేష్, రామచంద్ర, కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, చందు, చరణ్, రహంతుల్లా, రియాజ్, శివ, మణిస్వామి, మహిళలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

టేకులోడులో జగనన్న ఆరోగ్య సురక్ష

కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని టేకులోడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చిలమత్తూరు మండల ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ విఎస్ పురుషోత్తంరెడ్డి పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య నిపుణులతో మాట్లాడారు. వైద్యం కోసం వచ్చిన ప్రజల ఆరోగ్య సమస్యలకు మంచి వైద్యం అందించాలని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగా నాడు - నేడు ద్వారా ఆసుపత్రి భవనాల రూపురేఖలు మారుస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తూ, ప్రజట ఇంటి వద్దకే పాలనతో పాటు ఆరోగ్యం అందించేలా ఫ్యామిలీ ఫిజీషియన్ వ్యవస్థను తీసుకొచ్చారని ఆయన తెలియచేశారు.

జగనన్న సురక్ష ప్రజల ఆరోగ్య సంరక్షణ

మాట్లాడుతున్న మండల కన్వీనర్

లేపాక్షి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్టాళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి సంరక్ష అని వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని కల్లూరు గ్రామంలో సర్పంచు వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణ పోషణ కలిగిన ఆహార పదార్థాల స్టాళ్లను అంగన్‌వాడి కార్యకర్తలు ఏర్పాటు చేశారు. వీటిని వైసిపి నాయకులు సందర్శించారు. సంపూర్ణ పోషణ ఆహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను వివరించారు. అనంతరం మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి గ్యారెంటీ ఇస్తూ జగనన ్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం సచివాలయం ఉద్యోగులు, వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి ఆయా కుటుంబాల్లో ఎవరెవరికి ఏఏ వైద్యం అందించాలని నిర్ణయించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి లీలావతి, ఎంపిడిఓ నరసింహనాయుడు, వైకాపా నాయకులు రవీంద్రారెడ్డి, తిప్పన, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీస్వయంభేశ్వరుని ఆలయానికి దాత సమీవుల్లా రూ.లక్ష విరాళం


దాత సమీవుల్లాను సన్మానిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలో పునఃనిర్మాణంలో వున్న అతి ప్రాచీన శ్రీస్వయంభేశ్వర ఆలయానికి తనవంతుగా సమీవుల్లా లక్ష రూపాయల విరాళం అందచేశారు. మంగళవారం ఆలయాన్ని సందర్శించిన ఆయనకు మండలంలోని ఆలయాల ధర్మకర్త సుంకు సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు నందీశ్, గంగిరెడ్డిలు శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం దాత సమీవుల్లా లక్ష రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సమీవుల్లా మాట్లాడుతూ మతాలకు, కులాలకు అతీతంగా మనమంతా జీవిస్తేనే మనిషి జన్మ సార్థకమవుతుందన్నారు. దాత సమీవుల్లా బెంగుళూరులో వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకునిగా స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, షెక్ష, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి రక్ష

జగనన్న సురక్ష కార్యక్రమం దృశ్యం

కంబదూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైనధిగా నిలుస్తుందని వైసిపి నాయకులు అన్నారు. మంగళవారం కంబదూరు మండల పరిధిలోని అండేపల్లి గ్రామంలో అధికారులు, నాయకులు కలసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శిభిరాన్ని ప్రారంభించారు. శిభిరంలో పాల్గొన్న వారికి బిపి, సుగర్‌తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా మెరుగైన చికిత్స అందించి మందులు అందజేశారు. కంటికి సంబంధించిన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వైద్యులు తెలిపారు. అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైద్యాన్ని ప్రజల గడప వద్దకే తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరన ప్రసన్న కుమార్, ప్రవీణ్ కుమార్, ఆసియా, తహశీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపిడిఓ సుధాకర్, ఆర్ఐ కిరణ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వనజ అక్కమ్మ, వైసిపి నాయకులు, రాష్ట్ర డైరెక్టర్ బాబురెడ్డి, బీజి సెల్ ప్రధానకార్యదర్శి గోవిందు, సచివాలయ మండల కన్వీనర్ గంగధర, యూడిసి నాగభూషణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు రావాలని ।O। టెంకాయలు కొట్టిన టీడీపీ నాయకులు

- మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి ఆధ్వర్శంలో కర్రెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కర్రెమ్మ గుడిలో ।O। టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుండి బయటకు రావాలని కోరుతూ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని కర్రెమ్మ ఆలయంలో మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు 101 టెంకాయలు కొట్టారు. బాబు గారికి తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని తాయమ్మ అవ్వ కట్ట వద్ద నుండి ర్యాలీగా కర్రెమ్మ ఆలయంకు చేరుకున్నారు. అక్కడ టెంకాయలు కొట్టిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి మాట్లాడుతూ జగన్ కుట్రపన్ని మచ్చలేని నాయకుడు చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి జైలుకు పంపాడని దీన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమూర్తి, నాయకులు కేదార్‌నాథ్, మహేష్, రాంబాబు, మూర్తి, మధు, ఎల్లన్న, కరెంటు రామాంజి, పవన్, నరసింహులు, గొరువ గోపాల్, జంగిల్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు త్వరగా విడుదల కావాలని అమ్మవారికి పూజలు

- 101 టెంకాయల సమర్పణ

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

టెంకాయలను కొడుతున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ కేంద్రంలో వడ్డే కాలనీ లో తొలివెంకమ్మ దేవాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం మారుతి చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి ఆధ్వర్యంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి ఎలాంటి ఆపద కానీ అనారోగ్యం కానీ కలగకుండా త్వరగా నిర్దోషజగా మచ్చలేని వ్యక్తిగా బయటికి రావాలని టిడిపి నాయకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురంపార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్‌వలి, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు, 13వ వార్డు అధ్యక్షులు రామాంజినేయులు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్ తిమ్మారాయుడు, మల్లిపల్లి నారాయణ, మాజీ సర్పంచు చిక్కన్న, మాజీ అక్కమ్మగార్ల ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజు, కళ్యాణదుర్గం మండల మాజీ డీలర్ల సంఘం అధ్యక్షులు గౌని మంజునాథ్‌రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలో ప్రతిభ కనబర్చిన గ్రామీణ విద్యార్థి

విద్యార్థి హనుమంతు

గుడిబండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎస్.రాయాపురం గ్రామానికి చెందిన వి.హనుమంతు అనే విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు, ప్రధానోపాధా ్యయుడు రామమూర్తి, పిడి ఓం ప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ గ్రామీణ విద్యార్థి వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎంపికవటం గర్వించదగ్గ విషయమని పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఆర్థిక సాయం అందించిన పల్లె

ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామానికి చెందిన సన్నప్పయ్య భార్య ఇటీవల మరణించడంతో పాటు ఆయన కూడా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆయనను పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం అందించారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకున్న పల్లె అధైర్యపడవద్దని, తాను అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డితోపాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయండి

ఎస్‌పికి పుష్పగుచ్చం అందిస్తున్న సిఐ రాజా రమేష్

పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

బాధ్యతగా పని చేసి పోలీసుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. మంగళవారం పెనుకొండ పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన పి.రాజా రమేష్ ఎస్‌పిని ఆయన ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతపురం రేంజ్‌లో సిఐగా పని చేస్తున్న రాజా రమేష్ బదిలీపై పెనుకొండ టౌన్ సిఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్‌పి అభినందించి సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి జైలు శిక్ష

పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

7 సంవత్సరాల బాలికపై లైంగిక దాడి కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2 వేల జరిమాన విధించినట్లు జిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాల ప్రకారం గాండ్లపెంట మండలం, సోమయాజుపల్లి పంచాయతీ ఎర్రచేను పల్లి గ్రామానికి చెందిన ముద్దాయి ఇరగదిండ్ల గంగరాజు ఒక 7 సంవత్సరాల బాలికను ఆమె తల్లిదండ్రులు లేని సమయంలో బిస్కెట్లు, చాక్లెట్లు ఇప్పిస్తానని నమ్మించి ఒక పాడుబడిన ఇంటిలో బట్టలు విప్పి కౌగిలించుకొని మానభంగం చేయడానికి ప్రయత్నించాడని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుపై అక్టోబర్1వ తేది 2023 మంగళవారం అనంతపురం పోక్సో కోర్టు నందు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ విద్యావతి వాదనలతో ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ మధుసూధన్‌లు సాక్ష్యాధారాలతో నిరూపించడంతో జడ్జి రాజ్యలక్ష్మి నిందితుడికి ఈ శిక్ష విధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి నిందితుడికి శిక్షపడేలా చేసిన పోలీసులను అభినందించారు.

పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పెంపు

కొత్తచెరువు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

10వ తరగతి పరీక్ష తప్పిన మైగ్రేషన్ పత్రము కొరకు విద్యార్థులు చెల్లించవలసి రుసుము యొక్క గడువును పెంచినట్లు జిల్లావిద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని యాజమాన్య, గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీనిని గుర్తించి అక్టోబర్ 10వ తేదిలోపు పరీక్ష రుసుము చెల్లించడంతో పాటు ఎన్ఆర్ మరియు ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలని సూచించారు. 3 అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు ఉన్న విద్యార్థులు రూ.125లు, 3 కంటే తక్కువ సబ్జెక్టులు ఉన్న విద్యార్థులు రూ.110లు, మైగ్రేషన్ పత్రము కొరకు రూ.80ల రుసుమును ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెబ్‌సైట్ ద్వారా స్కూల్ లాగిన్‌లో మాత్రమే చెల్లించాలని, అప్లికేషన్లను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి ఐకమత్యంతో ముందుకెళ్ళాలి

- ఎన్ఎంయు రాష్ట్ర నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎంయు నాయకులు

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

ఎపిలో అతిపెద్దదైన ఎపి పిటిడి నేషనల్ యూనియన్ అసోసియేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన సందర్భంగా ఆ అసోసియేషన్‌నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సాయి అరామం చేరుకున్న వారు అక్కడ జరిగిన విజయోత్సవ సభకు ఉమ్మడి అనంతపురం జిల్లా నేతల 13 డిపోల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూత, మనం చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వ గుర్తింపు లభించిందని, ఇంకా పలు సమస్యలు ఉన్నాయని, ప్రధానంగా ఉద్యోగులకు రావాల్సిన పిన్షన్, ఉద్యోగుల భద్రత, రావాల్సిన బకాయిలు, తదితర వాటిని

బెయిల్ రద్దు అయితే జగన్‌రెడ్డికి జైలే

- 22వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు - మద్దతు తెలిపిన పలువురు నేతలు

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

బెయిల్ రద్దు అయితే జగన్‌రెడ్డికి జైలే గతి అని, వ్యవస్థలు మేనేజ్ చేస్తూ 10 సంవత్సరాలుగా బెయిల్ మీద ఉన్న నీవు ఎప్పుడు బెయిల్ రద్దు అయినా నీకు జైలే గతి అని అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అర్బన్ టిడిపి శ్రేణులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 22వ రోజుకు చేరుకున్నాయి. పెద్ద ఎత్తున పలువురు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అరెకటిక సంఘం నాయకులు సీసాల శీన, బాబ్జి, అశోక్, నాగేంద్రలు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి శిక్ష తప్పదని, వచ్చే ఆరు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, రాగానే జగన్ అక్రమాలపై దర్యాప్తు జరిపి జైలుకు పంపుతామన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని, ప్రపంచమంతా ఖండిస్తోందని, అందరి శాపాలు జగన్‌కు పాపాలుగా మారుతాయన్నారు. దీక్షలో పాల్గొన్న అరెకటిక సంఘ నాయకులు మాజీ కార్పోరేటర్ సీసాల శీనా, బాబ్జి, అశోక్, నాగేంద్ర, రాజేష్, శ్రీకాంత్, శ్రీధర్, ఆనందరావు, షబ్బీర్, విష్ణు సాయి, బాలు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నేతలు

సంఘీభావం తెలిపిన నాయకులు : కమ్మూరు నాగరాజు, రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి, సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, రాజారావు, జేయం భాష, గోళ్ల సుధా కర్‌నాయుడు, బోయపాటి బాల ప్ప, సున్నం శ్రీనివాసులు, వెంకటరాముడుగౌడ్, ఉప్ప శీనా, చెరుకూరి సుధాకర్, పరు శురామ్, పరంధామ, శీనా నా యక్, గుండప్ప, వడ్డే ముంశీ, గంగవరం అంజి, సరిపూటి శ్రీకాంత్, కుళ్లాయప్ప, మంజు, అంజలి, మల్లిక చౌదరి, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధికప్రాధాన్యం

- రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య రక్షణకు అధికప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సోదనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఈస్ట్ నర్సాపురం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిర ంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్రంలోని పేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందించాల న్న సంకల్పంతో ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని అన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను జల్లెడ పట్టి వారి ఇష్టం మేరకు పరీక్షలు నిర్వహించి వైద్య నిపుణులతో ఆరోగ్యం పట్ల సలహాలు, సూచనలు అందించడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించి వారిని ఆరోగ్య వంతులుగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ఆయన రోగులకు మెడికల్ కిట్టును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరా మిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, గ్రామ సర్పంచు గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్న కేశవులు, ఎంపిపి యోగేశ్వరి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్మవరంలో కదం తొక్కిన ముస్లిం సోదర, సోదరీ మణులు

- చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ.. పట్టణ వీధుల్లో భారీ ప్రదర్శన

- ధర్మవరంలో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి.. పరిటాల సునీత

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ధర్మవరంలో ముస్లిం మైనార్టీలు భారీ ప్రదర్శనతో కదం తొక్కారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి పరిటాల సునీత, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు పార్థసారథి, జనసేన నాయకుడు చిలకం మధుసూధన్‌రెడ్డితోపాటు ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్మ వరంలో ముస్లింలపై ఎందుకు దాడులు జరుగుతున్నాయి.. పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి పరిటాలస ఉనీత ఆరోపిం చారు. ధర్మవరంలో నమాజ్‌కు వెళ్తున్న యువకులను పోలీసులు అకారణంగా కొట్టారని ఆమె అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో ముస్లింలకు రక్షణ లేదన్నారు. మరోవైపు చంద్రబాబు అరెస్టును యావత్ ముస్లిం లోకమంతా ఖండిస్తోందన్నారు. అందుకే ఇలా వేల సంఖ్యలో ముస్లింలు రోడ్డుపైకి తరలివచ్చారన్నారు. ఎప్పుడూ బయటికి రాని మహిళలు కూడా ఇలా చంద్రబాబు కోసం రోడ్డుమీదకి రావడం చూస్తే ఆయన ముస్లింలకు ఎంత మంచి చేశారో అర్థం అవుతోందన్నారు. గతంలో మైనార్టీల ఓట్లతోనే సీఎం జగన్ గద్దెనెక్కారని, ఇప్పుడు అదే మైనార్టీలు ఆయనకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా చంద్రబాబు పక్షాన నిలబడుతారన్నారు. చంద్రబాబుపై కక్షకట్టి ఇలా అక్రమంగా కేసుల్లో ఇరికించారని, అయినప్పటికీ ఆయన ధైర్యంగా పోరాడుతున్నారని సునీత అన్నారు. త్వరలోనే నిజాయితీ నిరూపించుకుని కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు.

6న పామిడిలో జననన్నకు చెబుదాం

- పామిడికి కదిలిరానున్న జిల్లా కలెక్టర్ గౌతమి, అధికారయంత్రాంగం

పామిడి, అక్టోబర్ 03 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా అధికారయంత్రాంగం పామిడికి కదిలిరానుంది. ప్రజల సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించిన జిల్లా కలెక్టర్ గౌతమి ఇప్పటికే వివిధ మండలాల్లో చేపడుతున్న విషయం తెలిసిందే. ఈనేపద్యంలో ఈనెల 6వ తేది శుక్రవారం స్థానిక శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో వివిధ శాఖల జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ గౌతమి, జిల్లా అధికారయంత్రాంగం పామిడికి కదిలివస్తున్న తరుణంలో మంగళవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి అప్పాజి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి డిటి లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, ఆర్ఐ క్రాంతి కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌లు తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమై వివిధ అంశాలపై చర్చిస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం వేదికైన శ్రీ సరస్వతీ విద్యామందిరం సమావేశహాల్‌ను పరిశీలించి కల్పించాల్సిన సౌకర్యాలపై పాఠశాల యాజమాన్యంతో చర్చించారు. మండల ప్రజలంతా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను విన్నవించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో విఆర్ఓ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఖాజామైనుద్దీన్, పాఠశాల యాజవాన్యం తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి, ఎంపీపీలు

నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలి

- రైతాంగాన్ని నట్టేట ముంచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

రాప్తాడు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతు మోటార్లకు మీటర్లు బిగించరాదని ఏపి ఐతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య తెలియజేశారు. రాప్తాడు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిరసన తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచి చీకటిలో వేసినందుకు బ్లాక్‌డే చేపట్టామన్నారు. కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి అని అన్నారు. లక్కీమ్ పూర్‌లో రైతులు మరణానికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి. ఆసీస్ మిశ్రాపై చట్టపరమైన కేసు నమోదు చేయాలి, రైతులపై పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలి, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థ వంతంగా అమలు చేసి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలి, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి. గ్యాస్ సంవత్సరంలో మూడు సిలిం దర్లు ఉచితంగా ఇవ్వాలి, ఒక్కొ సిలిండర్ ధర రూ.400 ఇవ్వాలి, భూమిలేని కుటుంబాలకు ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమి ఇవ్వాలని ఏపి రైతు సంఘం, అనుబంధ సంఘాలు కలిసి డిమాండ్ చేస్తున్నాయన్నారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, కొండారెడ్డి, నారాయణరెడ్డి, సత్యప్ప, గోపాల్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతులు

ప్రజారోగ్యాల పరిరక్షణే జగనన్న లక్ష్యం - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, అక్టోబర్ 03 ప్రభాతవార్త

ప్రజారోగ్యాల పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికి ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి అప్పాజిరావు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిదిలోని దేవరపల్లి గ్రామంలో సర్పంచు సూర్యనారాయణ అద్యక్షతన కార్యదర్శి మునీంద్ర ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి జన్మోహన్‌రెడ్డి ముఖ్యఉద్దేశ్యం అన్నారు. అనంతరం జరిగిన ఉచిత వైద్యశిభిరంలో వైద్యనిపుణులు డాక్టర్ మౌనిక, డాక్టర్ వంశీకుమార్, డాక్టర్ మనీషా, డాక్టర్ సుధాకర్ బృం దం ప్రజ లకు వైద్యసేవలను అందించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూర్ శోభా మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్యమ్మ, ఈఓ ఆర్‌డి శశికళ, వైసీపీ నాయకులు, పిహెచ్‌సి సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

మహానీయుల ఆశయాలు కొనసాగిస్తాం.. సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,అక్టోబర్03ప్రభాతవార్త:

ముఖ్యంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డి రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకవచ్చి గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తాడం జరుగుతుందని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆది నారాయణ నాయక్ తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామసచివాలయం 4లో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి హీదయతుల్లా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీజీ చిత్రపటా నికి పూల మాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గాంధీజీ ఆశయాలు కొనసాగించడం సిఎం జగన్‌తోనే సాధ్యమవుతుం దన్నారు.స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీజీ బ్రిటీష్ వారితో ఎన్నో పోరా టాలు చేసిన మహనుబావుడాన్నారు. కావున గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. నేటి సమాజంలోని యువత మహనీ యుల ఆశయాలను ఆసరాగా తీసుకుని వారి అడుగు జాడలలో నడవల న్నారు. అలాగే గ్రామాలే దేశానికి పట్టుకోమ్ములన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్‌జిఎస్ బాలన్న,వార్డు సభ్యులు శిరోమణీ, అంజి, పద్మావతి, సచివాలయ కన్వీనర్లు అక్కులప్ప,రామ్మూర్తి, నాయకులు, కార్య కర్తలు, సచివాలయ ఉద్యో గులు, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళుర్పిస్తున్న దృశ్యం

సర్టిఫికెట్ల పరిశీలనకు 120 మంది అభ్యర్థులు హాజరు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్షలో సహిత విద్య విభాగములో ఖాళీగా ఉన్న రిసోర్స్ పర్సన్ (ఎంఆర్) పోస్టులకు దరఖాస్తు చేసుకుని స్టేట్ సమగ్ర శిక్ష ఆఫీస్ విడుదల చేసిన జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన ప్రక్రియను సమగ్ర శిక్ష కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంఈఓలు, హెచ్ఎంలతో రెండు బృందాలు సర్టిఫికెట్ల పరిశీలన జరిగిందని, మొత్తం 144 మంది అభ్యర్థులకు 120 మంది మాత్రమే హాజరయ్యారని, మిగిలిన 24 మంది గైర్హాజర య్యారని ఏపిసి వి.నాగరాజు, అసిస్టెంట్ ఐఈడి కోఆర్డినేటర్ శమ తెలిపారు. ఈ సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఏపిసి పరిశీలించారు. బుధవారం టివిఐ/హెచ్ఐలకు దరఖాస్తు చేసుకున్న 120 మంది అభ్యర్తుళ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఇందుకుగాను దరఖాస్తు సమయంలో సమర్పించిన సర్టిఫికెట్స్ 2 సెట్స్ గేజిట్ అధికారి దృవీకరణతో, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుతోపాటు హాజరు కావాలని కోరారు.

సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పరిశీలిస్తున్న ఏపిసి వి.నాగరాజు

మహిళా కవయిత్రి మల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యే అనంతను కోరిన కుమ్మర యువసేన నేత సీమకుర్తి రవితేజ

అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కొలి తెలుగు మహిళాకవయిత్రి ఆత్మకూరి మల్లమాంబ విగ్రహాన్ని అనంతపురం నగరంలో ఏర్పాటు చేయాలని ఏపి కుమ్మర యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సీమకుర్తి రవితేజ, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కోరారు. కుమ్మర సంఘం నేతలు మంగళవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవయిత్రి ముల్లమాంబ విగ్రహాలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయని, అంతటి గొప్ప కవయిత్రి విగ్రహాన్ని అనంతపురం నగరంలో కూడా ఏర్పాటు చేయాలని వారు ఎమ్మెల్యేని కోరారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం మల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేశారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో కవయిత్రి మల్లమాంబ విగ్రహం ఏర్పాటు ద్వారా నేటి తరానికి కవయిత్రి ముల్లమాంబ చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కుమ్మర సంఘం నేతలు రత్నమయ్య, ఓబులేసు, నాగార్జున, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతకు వినతిపత్రం అందిస్తున్న కుమ్మర యువసేన నాయకులు

మాంటిస్సోరిలో ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌లో మాంటిస్సోరి పాఠశాలలో ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ అనే కార్య క్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 10వ తరగతుల విద్యార్థులను నాలు గు వర్గాలుగా విభజించి, వారికి భాష సంబంధిత వ్యాకరణం, పదజాలం ఉచ్చా రణ, ఫొనెటిక్స్, ఫొనెటిక్స్ ట్రాన్స్ క్రిప్స న్‌కి సంబంధించిన పలు అంశాలపై వివిధ దశలలో నిర్వహించిన దారత, మౌఖిక పోటీలు నిర్వమించారు. ఈ పోటీలలో విద్యార్థులు అత్యుత్సాహంగా పాల్గొని, ఇంగ్లీష్ భాషపై తమకు గల మక్కువను తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనడం వల్ల తాము భవిష్యత్తు ఆంగ్ల భాష భవిష్యత్తులో ఆంగ్ల భాష ప్రావీణ్యత పరీక్షలైన టోఫెల్, ఐఈఎల్‌టిఎస్ వంటి పరీక్షలకు సిద్ధం కావడానికై మెండుగా ఆత్మవిశ్వాసం పెరిగిందని, అంతేకాకుండా ఈ పోటీ పరీక్ష తమకు ఇంగ్లీష్ అప్‌స్కిల్లింగ్ కార్యక్రమం వంటిదని వారు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి విజేతల ప్రశంసాపత్రాలు, ఛాంపియన్ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె. పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలను చూపుతన్న విద్యార్థులు

పతి పేదవాడి ఇంటికి ఆరోగ్యం.. ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి ఇంటికి ఆరోగ్యం అందించాలని ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారు. అదే విధంగా గ్రామంలో నిర్వ హించిన కార్యక్రమంలో అందరికీ వైద్యం చేసి వారికి తగిన జాగ్రత్తలు చెప్పాలని డాక్టర్స్‌కి తెలియజేశారు. అదే విధంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రతి గ్రామంలో ఉచిత బోర్లు వేస్తూ రైతులకు ఎంతో సహాయం చేస్తున్నా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, సర్పంచు చిన్నికృష్ణారెడ్డి, వైద్య అధికారి, డాక్టర్లు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

సీఎం జగన్‌కు వారాహి జ్వరం

- అల్లర్లు సృష్టిస్తే సహించం - జనసేన రాష్ట్ర కార్యనిర్వహక ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి సీఎం జగన్‌కు వారాహి విజయయాత్ర జ్వరం పట్టు కుందని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధా న కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెదల సభలో గొడవ సృష్టించేందుకు అధికార పార్టీ నాయకులు ప్రణాళిక రచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఏ మాత్రం గొడవ జరిగినా జనసైనికులు వైసీపీ అల్లరి మూకల పీచమను స్తారని అప్పుడు వారిపై కేసులు బనాయించాలన్న వైసీపీ కుయు క్తులను తిప్పికొడతామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సహనమే వైసీపీ నాయకులను కాపాడుతోందని, తెగేవరకు లాగితే వైసీపీ అల్లరి మూకల తాట తీయడం మాకు చిటికేసిన సమయం కూడా పట్టదు అన్నారు. పవన్ కళ్యాణ్‌పై ఈగ వాలినా ప్రభుత్వ బాధ్యత వహించాలని భవాని రవికుమార్ అన్నారు.

భవాని రవికుమార్

మద్యం కేసులో పట్టుబడిన వాహనం ప్రభుత్వానికి జప్తు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ఆగస్టు 13న ఇరువురు వ్యక్తులు కర్ణాటక మద్యంను హోండా సిటీ కార్‌లో తరలిస్తూ పట్టుబడినారని, సదరు వాహనంను ప్రభుత్వానికి జప్తు చేయు నిమిత్తం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో ఉన్న చిరునామాలో వాహన యజమాని కొరకు ప్రయత్నించగా, ప్రస్తుతం అక్కడ నీవసించుట లేదని, ఎక్కడ ఉన్నదీ తెలియరాలేదని, ఇందుమూలంగా వాహనం యజమానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అనంతపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చునని సెబ్ సీఐ ఆర్.రవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వాహనం గురించి ఎవరూ అభ్యంతరం చేయని పక్షంలో వాహనము ప్రభుత్వానికి జప్తు చేయబడుతుందని తెలిపారు. సదరు వాహనం గురించి ఎవరూ అభ్యంతరం చేయని పక్షంలో వాహనము ప్రభుత్వానికి జప్తు చేయబడుతుందని తెలిపారు.

వారాహి యాత్రలో అల్లర్లు సృష్టిస్తే రాష్ట్రం రావణ కాష్టం అవుతుంది

- పులివెందుల రాజకీయాలను సహించం

- జనసేన జిల్లాప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహజ విజయ యాత్రలో అల్లర్లు సృష్టించాలని ప్రయత్నిస్తే రాష్ట్రం రావణ కాష్టం అవుతుందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు. జనసేన, తెలుగుదేశం పార్టీ మధ్య పొత్తు నేపథ్యంలోరాష్ట్రంలో భవితవ్యం ఉందన్న దురుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల రాజకీయాన్ని చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. తమ అధినేత పవన్ క ళ్యాణ్‌పై ధూళి వాలినా వైసీపీ అల్లరి మూకల దుమ్ము దులుపుతామని పత్తి చంద్రశేఖర్ ఘాటుగా హెచ్చరించారు.

10వ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల సంచాలకులకు ఆదేశాల మేరకు మార్చి -2024లో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష తప్పిన (ప్రైవేట్), మైగ్రేషన్ పత్రము కొరకు విద్యార్థులు చెల్లించవలసిన రుసుము తేదీలను మరొకసారి పొడిగించినట్లు డిఇఓ వి.నాగరాజు, ఏసి గోవింద నా యక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

CHANGE OF NAME

I TATICHERLA SYED NISSAR AHEMED (OLD NAME) S/O

04ATP03_04ATP03.qxd 03-10-2023 PM 11:19 Page 1

పెడన సభను అడ్డుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే

ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి - చిలకం మధుసూధనరెడ్డి హెచ్చరిక

ధర్మవరం టౌన్; అక్టోబర్ 3 ప్రభాతవార్త

వారాహి యాత్రలో భాగంగా క్రిష్ణా జిల్లా పెడనలో జరగనున్న పవన్ కళ్యాణ్ బహిరంగ సభను అడ్డుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెడన బహిరంగ సభను భగ్నం చేసేందుకు కొందరు వైసిపి నాయకులు కుట్రలు పన్నుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అక్కడ అల్లర్లు సృష్టించేం దుకు వేల మందిని పెడనకు తరలిస్తున్నట్లు తెలిసిందని తెలిపారు. తమకు ఎవరి పైనా వ్యక్తిగత విభేదాలు లేదని, రాజకీయ విభేదాలేనని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పులివెందుల విష సంస్కృతి తెచ్చేందుకు ముఖ్యమంత్రి యత్నిసు న్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే ది జనసేన-తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనన్నది వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఆరు నెలల తరువాత వైసిపి నాయ కులను, కార్యకర్తలను కాపాడేవారు ఉండదని ఆయన హెచ్చరించారు. తమ సేనలు శిక్షణ పొందిన సైనికుల్లా పనిచేస్తారని ఆయన తెలిపారు. పెడన సభలో ఎలాంటి అల్లర్లు జరగకుండా చూసే బాధ్యత పోలీసులదేనని ఆయన తెలిపారు. తమపై దురాగతాలకు పాల్పడి అధికారం కోల్పోయిన తరువాత తమ కాళ్ళబేరానికి వచ్చే అవకాశాన్ని కూడా పోగొట్టుకోవద్దని ఆయన వైసిపి నాయకులకు హితవు పలికారు. రాష్ట్రాన్ని కాపాడాలన్న ఏకైక లక్ష్యంతోనే పవన్ కళ్యాణ్ టిడిపితో కలసి పనిచే యాలని నిర్ణయం తీసుకు న్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును పవన్ కళ్యాణ్ బాధ్యతగా తీసుకున్నారని తెలిపారు. వైసిపి తప్ప తమతో కలిసి వచ్చే పార్టీలతో కలుస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అక్రమ పాలనపై మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మౌనం వీడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి అందరి భాద్యతగా భావించాలని ఆయన సూచించారు. కక్షసా ధింపు చర్యలు అమలులో భాగంగా 73 ఏళ్ల చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపని సాధించింది ఏమీ లేదన్నారు. జనసేన - తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని జనం ఆహ్వానిస్తున్నారనడానికి చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తున్న జనమే నిదర్శనమన్నారు. ప్రభుత్వ అరాచకాలకు తట్టుకోలేక జనంలో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని ఆయన తెలిపారు. అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం ఎక్కడకు పోతోందని, ఇదేనా రాజనీతి అంటూ ఆయన ప్రశ్నించారు.

మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

జగన్ అరాచకాలను ప్రశ్నించినందుకే చంద్రబాబు అరెస్ట్

- బికె.పార్థసారథి - 21వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

పెనుకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

జగన్ అరాచకాలను ప్రశ్నించినందుకే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బికె.ఆధ్వర్యంలో 21వ రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బికె. మాట్లాడుతూ.. తప్పుడు కేసులు, అసత్య ప్ర చారాలు చేస్తూ, దేశం గర్వించే నేత నారా చంద్రబాబు నాయుడుని జైలు లో పెట్టారన్నారు. కక్ష రాజకీయాలు తప్ప ఆయన అరెస్టుకు ఎలాంటి కార ణాలు, ఆధారాలు లేవన్నారు. లక్ష కోట్లు అవినీతితో ఆనాడే ఉమ్మడి రాష్ట్రా న్ని దోచేసి 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. అరా చక విధానాలను అవినీతి బురదలో నిండా మునిగిన జగన్ ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల చంద్రబాబుని అరెస్టు చేసి జైలులో పెట్టడం జగన్ నియంతృత్వ పోకటలకు నిదర్శనం అన్నారు. ప్రజల మద్య ఉండి సమస్యల గురించి మాట్లాడే చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాబు అరె స్టును జీర్ణించుకోలేక జగన్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బికె సతీమణి కమలమ్మ, కుమారుడు సాయి కళ్యాణ్, జివిపి నాయుడు, సుబ్బరత్నమ్మ, రొద్దం నరసింహులు, ముని మడుగు వెంకటరాముడు, కేశవ య్య, భాను కీర్తి, రామ కృష్ణ, కృష్ణమూర్తి, అనసూయమ్మ, నాగమణి, చంద్రకాంతమ్మ, రత్నమ్మ, సుజాతమ్మ, సంజీవరెడ్డి, రామ కృష్ణ, కన్న స్వామి, పుల్లగూర్ల శ్రీనివాసులు, లక్ష్మి నారాయణరెడ్డి, దారప నేని రామలింగ, గొందిపల్లి సూరి, బాబుల్‌రెడ్డి, గీతా హనుమంతు, పోతి రెడ్డి, నాగరాజు, ఆదిశేషు, హుజూర్, రియాజ్, ఖలీల్, నజీర్, షము న్, జిలాని, అశ్వర్థ, కిష్టప్ప, హనుమంతనాయక్, చిన్నపోతన్న, నరసన్న, తిమ్మ య్య, శేఖర్, బుసప్ప, చెరువు రామాంజి, రాచూరు నాగేంద్ర, వెంకటరెడ్డి, ఆవుల నరేంద్ర పీపారం చంద్ర, మాగే చెరువు రామాంజి, భాస్కర్, అశోక్, పార్థ, గోపాల్, కొల్లప్ప, వెంకటేష్, నరసింహ మూర్తి, సూరి, నరేష్, హరీష్, వెంకటరాముడు, నారాయణప్ప, శెట్టిపల్లి ఆది, వెంకటరాముడు, ప్రభంజన్‌కుమార్, తిప్పన్న, రాము, తిరుపాల్, రమణ, నరసిం హుడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్ సేవలు అభినందనీయం

ఉచిత తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం రూరల్,అక్టోబర్ 03 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలు అభినం దనీయమని రాప్తాడు ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాచానపల్లి పంచా యితీ బిఎన్ఆర్ కాలనీ సమీపంలో సర్పంచ్ అంజినేయులు యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ఎమ్మె ల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,వైకాపా మహి ళా నాయకురాలు భానుమతి స్థానిక, మండల నాయకులతో కలసి ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అంజినేయులు యాదవ్ మండల, స్థానిక నాయకులను కలుపుకుని పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపించడంతో పాటు గ్రామంలోని ప్రజలకు అనేక విధాలుగా సేవ కార్యక్రమాలు చేస్తుండం చాలా సంతోషదాయకమన్నారు. సర్పంచ్ అంజినే యులు యాదవ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి అధ్యయన కమిటీ మెంబర్ ధనుంజయ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి,ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్, కార్మిక విభాగం అధ్యక్షులు వద్దే లింగమయ్య,మాజీ ఎంపిపి సూర్యనారా యణరెడ్డి,పిఏసి చైర్మన్ జయకృష్ణారెడ్డి, ఎంపిటిసిలు గౌస్, సునీల్ దత్తారెడ్డి, సందీప్‌యాదవ్, మాజీ సర్పంచ్ మూలి లోకనాథ్‌రెడ్డి, నాయకులు వై.రామ కృష్ణారెడ్డి,పూజారి రామ్మోహన్, ఉట్టి బాలకృష్ణ,రాకెట్ల రామాంజినేయులు,డిష్ రమేష్,డిలర్లు రామాంజినే యులు,అశోక్ ఆనంద్‌రెడ్డి, వెంక టేష్, ఉప సర్పంచ్ వరలక్ష్మి సుభ్ర మణ్యం, మాజీ ఉప సర్పంచ్ రామచంద్రా,వార్డు సభ్యులు,పంచాయితీ కార్య దర్శి రామకృష్ణ, మండల, సుభాహన్,దేవా, నాగర్జున, స్థానిక, మండల నాయకులు, కార్యకర్తలు,మహిళాలు,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉచిత తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బిందెలకు తాగునీటిని నింపుతున్న దృశ్యం.

ప్రజా ఆరోగ్యానికి రక్ష జగన్న సురక్ష - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు రక్షణ కవ చం లాంటిదని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో సర్పంచు ప్రకాష్‌రెడ్డి, ఎంపిపి పెద్దన్నలు కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వెళ్లి డాక్టర్లు వైద్య చికిత్సలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. దివంగత నేత వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టడం వల్ల దాని ద్వారా జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలందరికీ చేయిపట్టుకుని నడి పించే కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి స్థానికప్రజా ప్రతిని ధులు కూడా వైఎస్ఆర్ సిపి నేతలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనారోగ్యంతో ఉన్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్ నాయక్, హరిత, కార్తిక్‌రెడ్డి, ప్రియాంక, రుషికేష్, మండల వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు, గ్రామ సచివాలయ అధికారులు, నర్సులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి రక్ష జగన్న సురక్ష - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అడ్డంగా ఆపేస్తారు..దారులు మూసేస్తారు..!

ః రహదారులే పార్కింగ్ స్థలాలు..! ః ట్రాఫిక్ సమస్యతో జనం సతమతం..!

తాడిపత్రి,అక్టోబరు3, ప్రభాతవార్తః విద్య, వైద్యం, వాణిజ్యం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తాడిపత్రి, యాడికి, రాయలచెరువు వంటి ప్రాంతాలు ట్రాఫిక్ దిగ్బంధంలో చిక్కుకుం టున్నాయి. ప్రధాన రహదారుల పక్కన నిర్మిస్తున్న భవనాలకు పార్కింగ్ స్థలాలు వదలకపోవడంతో వాహ నాల రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. చాలా చోట్ల మాస్టర్ ప్లాన్ ఊసు లేకపోవ డంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. తాడిపత్రి పట్టణంలో 1.25 లక్షల జనాభా, యాడికి పట్టణంలో 18 వేలకు పైగా, రాయల చెరువులో 8.5 వేల మంది జనాభా నివసిస్తున్నారు. తాడిపత్రి, రాయలచెరువు పరిసర ప్రాంతాల్లో 500కు పైగా పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు న్నాయి.

ఇవి జాతీయ రహదారి పక్కనే ఉండటంతో నిత్యం వచ్చి వెళ్లే వాహనాలతో ప్రధాన రహదారులన్నీ రద్దీగా ఉంటాయి. పరిసర ప్రాం తాల నుంచి అధిక సంఖ్యలో జనం రాకపోకలు సాగిస్తుండటం, వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రధాన రహదారుల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యతో విలువైన సమయం వృథా అవడంతో పాటు సరైన సమయానికి గమ్యం చేరుకోలేకపోతున్నామని పలువురు వాపోతున్నారు.

ః ఇక్కడ ఇదీ పరిస్థితి..! తాడిపత్రిలోని మెయిన్ బజార్, నవరంగ్ టాకీస్ రోడ్డు, పుట్లూరు రోడ్డు సర్కిల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డు, కడప రోడ్డు, యాడికిలోని వైఎస్సార్ సర్కిల్ నుంచి చింతవనం ఆంజనేయ స్వామి గుడి వరకు, కోమటి బజార్, బస్టాండు సర్కిల్, కుంట, రాయలచెరువులోని ప్రధాన రహదారి, నిమ్మకాయల మండిల ప్రాంతం, నగరూరు రోడ్డు, ఏపీజీబీ సమీపం, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలతో జనం గగ్గోలు పెడుతున్నారు. ప్రయాణికులు, వ్యాపారులు, వాహనదారులతో ఈ ప్రాంతాలు కిక్కిరిసి దర్శనమిస్తున్నాయి. ఇక్కడ రహదా రులే పార్కింగ్ స్థలాలుగా మారడంతో సమస్య జఠిలంగా మారింది. ఈ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు కేటా యించక పోవడంతో రహదారులపైనే వాహనాలు నిలపాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. వీటికి తోడు ఆయా ప్రాంతాల్లో బహుళ అంతస్థుల భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేసేట ప్పుడు వాహనాలు నిలిపేందుకు స్థలాలు కేటాయించకపోవడమే గాక వాటి ముందున్న స్థలాలను కూడా ఆక్రమించుకుంటుండటంతో సమస్యలు ఉధృ తమవుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన పట్టణ ప్రణాళిక, పంచా య తీల అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం పలు అనుమా నా లకు తావిస్తోంది. వీటికి తోడు తోపుడుబండ్ల వ్యాపారులు రోడ్లపైనే వ్యా పా రాలు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్‌కు మరింత అంతరాయం ఏర్పడు తోంది.

ః అడ్డంగా నిలిపేస్తూ..దారులు మూసేస్తూ..! తాడిపత్రిలోని మెయిన్ బజార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, యాడికిలోని పెద్దమ్మగుడి వీధి, కోమటి బజార్, రాయలచెరువులోని మండీల సర్కిల్, ఆసుపత్రి ఎదుట వాహనాలను అడ్డంగా నిలిపేస్తూ పాదచారులను, వాహనదారు లను తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నారు. అధికారులకు, పాలకులకు ముందు చూపులేకపోవడం, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించాలనే ధ్యాస లేకపోవడంతో రహదారులపై రాకపోకలు అష్టకష్టాలను తలపిస్తున్నాయని జనం వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాల్లోని ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

తాడిపత్రిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ట్రాఫిక్ సమస్య

తాడిపత్రిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ట్రాఫిక్ సమస్య

వైకాపా ప్రభుత్వంలో ప్రతికుటుంబానికి ఆరోగ్య భద్రత - జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిస్తూన్నాంమని జిల్లాపరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అన్నారు.మంగళవారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని కొట్టాలపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సర్పంచు పార్వతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా జడ్పిచైర్మన్ తోపాటు, ఎంపీపీ సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్,మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి, జిల్లా మలేరియా అదికారి ఓబులు, ఎంపిడిఓ తేజోత్స్న,తహశీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య శిబిరానికి సుమారు 354 మంది వివిధ అనారోగ్య సమస్యలపై శిబిరానికి హాజరు కావడం జరిగింది. వైద్యులు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి మందులను పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనకాలజీ వైద్యులు డాక్టర్ సిపార్ బేగం, జనరల్ ఫిజి షీయన్ డాక్టర్ మనోరాజ్ 136 మందికి వైద్య పరిక్షలు నిర్వహించగా అందులో 50 మందిని అనంతపురం గవర్నమెంట్ ఆసుపత్రికి రెఫర్‌చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో జెసిఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,ఎంపిటీసీ కాలవ వెంకటలక్ష్మి, మండల కన్వీనర్ నరేష్, మండల వైద్యాదికారి స్వాతిలక్ష్మి, ఈఓ ఆర్‌డి దామో దరమ్మ, పంచాయితీ సెక్రటరి సాదిక్, సచి వాలయం సెక్రటరీ సువర్ణ, వైద్య సిబ్బంది ,సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ప్రజాప్రతినిదులు,అదికారులు

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. పుట్లూరు మండలం చెర్లోపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్యనిపుణులతో మాట్లాడారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలతో ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు గ్రామ సచివాలయ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హెల్త్ క్యాంపునకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులచే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంత రం వారికి మందులు ఉచిత ంగా పంపిణీ చేశారు. ప్రజల కు మెరుగైన ఆరోగ్య సురక్ష ద్వారా మరింత చేరువ చేసు ్తం దని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, మండల అధికారులు, వైద్యాధికారులు, సచి వాలయం సిబ్బంది, ఎఎనఎంలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితాప్రత్యేక సవరణ

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టినట్లు శ్రీసత్యసాయి జిఆల్ల కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివరించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమీక్షిస్తున్నామన్నారు. వారి సూచనలతోపాటు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల నిమిత్తం ఫారం 6,7,8లు దరఖాస్తులు అందాయని, వాటిని 90 శాతం పరిష్కరించడం జరిగిందన్నారు. నిబంధనలకు అనుగుణంగా లేని దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, కొత్తగా వచ్చిన ఓటింగ్ మిషన్లు, ఈఎంఎస్ ద్వారా స్కానింగ్ 6వ తేదిలోపు డెల్ ఇంజనీర్ సమక్షంలో ఎటిపి, ఈ నెల 10వతేదిన పూర్తి చేయడానికి చర్యలు చేపడు తున్నట్లు తెలియజే శారు. అనంతరం రిటరి న్నింగ్ అధికారు లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లా డుతూ, ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెములు, అభ్యంతరాలు అనోమలిస్, చని పోయిన, డూప్లికేట్ బదిలీ చేయ బడిన నకిలీ ఓటర్ల జాబితా వెరిఫికేషన్, ఎపిక్ కార్డుల జనరేషన్, తదితర ఆన్‌లైన్ పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే డిస్పోజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారి పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం తిప్పే నాయక్, కదిరి రాఘవేంద్ర, మడకశిర చిన్నయ్య, పుట్టపర్తి ఎన్నికల విభాగా డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, కలెక్టరేట్ ఎన్నికలకు సంబంధించి డిప్యూటీ తహశీల్దార్లు భాస్కర్, మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, అధికారులు

మేధావులపై, కేంద్ర ప్రభుత్వ ఎన్ఐఎ అనుచిత చర్యలను నిరసిద్దాం

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పౌర సమాజంలో ఒక ముఖ్యమైన గుర్తింపు కలిగిన మేధావులు- మాజీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రఖ్యాత లాయర్ రసూల్‌పై అనుచితంగా, అన్యాయంగా ఎన్ఐఎ కేసులలో చేర్చాడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అనంతపురం మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నిన్న ఉదయానే , వారిద్దరి ఇళ్లకు వెళ్లిన బెంగుళూరు ఎన్ఐఏ పోలీసులు, ఇళ్లను సోదా చేశారు. వాళ్లకు మాములు పుస్తకాలు తప్ప ఇంకేమీ దొరకలేదు అని చెప్పారు. వారిద్దరూ సాధారణ జీవితం గడుపుతున్న వారు. సామాన్యుల వైపు, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల వైపు నిలబడి, అన్యాయాన్ని అసమానతలను ప్రశ్నిస్తున్న వాళ్లు అని చెప్పారు. వాళ్ల జీవితం అంతా బహిరంగమే. విభిన్న అభిప్రాయాలు ఉన్న మేమంతా వారితో కలిసి పని చేస్తున్నామన్నారు. ఒక గౌరవనీయమైన స్థానం లో ఉన్న వారిని, సంబంధం లేని కేసులో చేర్చడం ద్వారా మేధావులను సామాజిక కార్యకర్తలను భయపె ట్టవచ్చని అనుకోవడం మూర్ఖత్వం అని ఆయన ఖండించారు. చట్ట విరుద్ధం. నిజానికి ఇప్పటికే ఈ విషయం ఎన్ఐఏకు అర్థ మయ్యే ఉంటుంది. చంద్రశేఖర్‌పై, రసూల్‌పై ఎన్ఐ ఎ పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవా లని కోరు తున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్

చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్తాం

- రేపటితో ముగియనున్న రిలే నిరాహార దీక్షలు - మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్ చౌదరి

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ నిర్ణయించినట్లు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షుడు అచ్చంన ఆయుడుతో మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేవంలో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగించాలని నిర్ణయించారు.

గ్రామ, బూతు, వార్డు స్థాయికి చంద్రబాబు అక్రమ అరెస్టు అంశం తీసుకెళ్లాలని, అక్కడే సమావేశాలు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ మండలి చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, దేవళ్ల మురళీ, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ ఆరోగ్య రక్ష - కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

గాండ